పొంగిన వాగులు.. నిండిన చెరువులు

- జిల్లావ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం
- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- అలుగుపోస్తున్న చెరువులు, కుంటలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు


అలుగుపోస్తున్న గందమల్ల చెరువు


బొమ్మలరామారం : హాజీపూర్ చెక్‌డ్యామ్ వద్ద వరద ప్రవాహం

భువనగిరి : జిల్లావ్యాప్తంగా ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పలు వాగులు, వంకలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నారు. చిన్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బీబీనగర్ మండలం రావిపహాడ్, భువనగిరి మండలం అనాజీపురం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భువనగిరి మండలం బొల్లేపల్లి, బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికే వాగును అధికారులు పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు.

బీబీనగర్ : మండలంలోని రుద్రవెల్లి- జూలురు, రావిపహాడ్‌తండా- అనాజిపురం, గూడూరు- అన్నంపట్ల మధ్య గల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బీబీనగర్- గూడూరు సర్వీస్ రోడ్డు మార్గంలో చిన్నేటి వాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. మండల పరిధిలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బృందావన్ కాల్వ ద్వారా మోత్కూరు పెద్ద చెరువు నిండి అలుగు పోస్తుంది. నార్కట్‌పల్లి రోడ్డు వెంట క్లెం రాములు, క్లెం సైదులు ఖాళీ స్థలాన్ని అద్దెకు పాత ఇనుప సామాన్ల దుకాణం నిర్వహిస్తున్నారు. వరద తాకిడి దుకాణంలోని సుమారు రూ.50 వేల విలువైన పాత ఇనుప సమాను కొట్టుకుపోయిందని వారు లిపారు. ఇందిరానగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణ వరదతో నిండి పోయింది. దీంతో పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు.

అడ్డగూడూరు : మండలంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు ఆరు గంటల పాటు కురిసిన వర్షానికి మండలంలోని పలు చెరువులు నిండి అలుగుసోస్తున్నాయి. పత్తి, కంది పంటలు నీట మునిగాయి. అడ్డగూడూరు - గోవిదాపురం, వెల్దేవి - అజింపేట గ్రామాల మధ్య గల లో లెవల్ బ్రిడ్జి వద్ద నక్కలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. మానాయికుంట- గురజాల మధ్య గల మూసీ వాగు ఉధృతంగా ప్రవహించడంతో మానాయికుంట వైకుంఠధామం నీట మునిగింది. మండల కేంద్రంలో ని గోదుమకుంట అలుగుపోయడంతో పక్కనే నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం -2 చుట్టూ వరద నీరు చేరింది.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. చొల్లేరు - మర్రిగూడెం గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ వంతెన పై నుంచి వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు గ్రామాల మధ్య రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్ నాయక్, ఆర్ఐ శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారి సుమన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బిక్కేరు వాగు ఉ ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. ఉప్పలపహాడ్ వద్ద బిక్కేరు వాగు సమీపంలో రైతులు వ్యవసాయ బావుల వద్ద వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. తహసీల్దార్ లావణ్య, పలువురు అధికారులు సోమవారం పలు వాగులను పరిశీలించారు.


అడ్డగూడూరు : నక్కలవాగు వద్ద ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వాహనదారులు


యాదగిరిగుట్ట రూరల్: చొల్లేరు- మర్రిగూడెం మధ్య రాకపోకలను నిలిపివేస్తున్న అధికారులు

గుండాల : మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని కొత్త కుంటకు గండి పడింది. సోమవారం తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఐబీ ఏఈ పరమేశ్వర్ పరిశీలించారు. మాసాన్‌పల్లి గ్రామంలో బొంత నర్సయ్య ఇల్లు కూలిపోయింది. అనంతరం గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్యన ఉన్న కల్వర్టులో తట్టిన చెత్తను, కంపను జేసీబీతో అధికారులు తొలగించారు. మండలంలోని మాసాన్‌పల్లి చెరువు అలుగుపోస్తోంది.

బొమ్మలరామారం : మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. షామీర్‌పేట వాగులో వరద నీరు ఖాజీపేట, హాజీపూర్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది. బండకాడిపల్లి చెక్ డ్యామ్ వద్ద ప్రమాదకర స్థాయిలో వరద నీరు చెక్ డ్యామ్ సైడ్‌వాల్‌పై నుంచి ప్రవహిస్తుండడంతో స్థానికులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. బండకాడిపల్లి-మునీరాబాద్ గ్రామాల మధ్య చెక్ డ్యామ్‌ను తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ డీఈఈ కవిత పరిశీలించారు. ఆ గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేశారు. మర్యాల, కంచల్ తండా గ్రామాల సమీపంలో గల రోడ్లు ధ్వంసం కాగా తహసీల్దారు శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీశైలంలు పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు.

రాజాపేట : తుర్కపల్లి మండలంలోని గంధమల్ల చెరువు అలుగు పోస్తోంది. సోమవారం మండలంలోని బేగంపేట వాగులోకి గంధమల్ల చెరువు నీరు చేరుతోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మోటకొండూర్: మోటకొండూర్ పెద్ద చెరువు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నిండి అలుగుపోస్తోంది. దీంతో గ్రామస్తులు కట్టమైసమ్మకు బోనాలు తీశారు. ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామపెద్దలు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, సదాశివుడు, వంగపల్లి మహేందర్, బాల్ద సిద్దులు, జంపాల నాగచందర్, చిర్ర రవీందర్, ఎగ్గిడి వెంకటయ్య, బొట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.


మోత్కూరులో నీట మునిగిన పాత ఇనుప సామాను దుకాణం


అడ్డగూడూరు : ధర్మారంలో పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు


మోటకొండూర్ పెద్ద చెరువు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు


ఆత్మకూరు(ఎం): ఉప్పలపహాడ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బీబీనగర్ : మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హనుమంతురావు సూచించారు. సోమవారం బీబీనగర్‌లోని జాతీయ రహదారి మార్గంలోని సర్వీస్ రోడ్డుపై ప్రవహిస్తున్న చిన్నేటివాగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారుల పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు రాకపోకలను సాగించకుండా అధికారులు తగు చర్య తీసుకోవాలన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని చొల్లేరు-మర్రిగూడెం గ్రామాల మధ్య లో - లెవల్ వంతెనపై నుంచి వెళ్తున్న వరద ప్రవాహాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ గణేష్ నాయక్ పలువురు అధికారులు ఉన్నారు.

బస్వాపురం రిజర్వాయర్‌తో జిల్లా సస్యశ్యామలం


వడపర్తి కత్వ వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : బస్వాపురం రిజ్వరాయర్‌తో యాదాద్రి భువనగిరి జిల్లా సస్యశ్యామలవుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వడపర్తి గ్రామం వద్ద కత్వ ద్వారా భువనగిరి చెరువుకు నీటి విడుదల చేశారు. అంతకు ముందు కత్వా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేశం, కూర వెంకటేశం, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేష్, జలీల్,బాలరాజు,ప్రవీణ్,రమేష్ పాల్గొన్నారు.

టీషర్ట్స్ పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం అదే గ్రామానికి చెందిన నిడికొండ శివరాములు టీషర్ట్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు మంజుల రూ.6వేల విలువ గల రెండు బ్యాండులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, పాఠశాల చైర్మన్ నర్సమ్మ, ఉపాధ్యాయులు కలీమొద్దీన్, వెంకట్‌రెడ్డి, విజయలక్ష్మి, మేరీ, నర్సిరెడ్డి, మంజుల, జ్యోతి, నర్సింహ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో నవీన్ కుమార్, ఎంపీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది ఉన్నారు.

హామీల అమలులో విఫలం

మోటకొండూర్: హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువును సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసపూరిత హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా చోద్యం చూస్తుందన్నారు. రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అంతకు ముందు మండల కేంద్రాలనికి చెందిన పన్నాల వీరమల్లారెడ్డి, సాయిరెడ్డి, తాళ్లపల్లి వెంకటయ్య కుటుంబాలను పరామర్శించారు. సమావేశంలో భూమండ్ల ఐలయ్య, భూమండ్ల సుధీర్, సిరబోయిన నర్సింగ్‌యాదవ్, జివిలికపల్లి వెంకటేష్, నర్సింహ్మా, మల్గ శ్రీశైలం, పాండు, ఇస్తారి ఉన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం


సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

రాజాపేట : రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత సింగరబోయిన నర్సింహ యాదవ్ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సమకూర్చిన సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, రోటరి క్లబ్ గవర్నర్ శ్రీరామ్ ప్రసాద్, అధ్యక్షుడు పీ ఆగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, శెట్టి బాలయ్య, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిమెంట్ బస్తాలు పంపిణీ

ఆలేరు రూరల్: మండలంలోని కొల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి సిమెంట్ పంపిణీ చేశారు. 18 మందికి గాను ఒక్కొకరికి 10 సిమెంట్ బస్తాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్యవెంకటేష్, పిల్లమర్రి శంకరయ్య, గాజుల నర్సయ్య పాల్గొన్నారు.

హోటల్‌లో మద్యం పట్టివేత

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పోలీసులు సోమవారం తనిఖీలు చేశారు. రత్నానగర్ కాలనీ పరిధిలోని క్లెం యాదయ్యకు చెందిన చాయ్ హోటల్‌లో తనిఖీలు నిర్వహించగా.. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం, బీరు బాటిళ్లు లభ్యమయ్యాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

చట్టాలపై అవగాహన

భువనగిరి : చట్టాల పై అవగాహన కలిగిఉండాలని ఎస్సై రాములు నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో రాచకొండ ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎస్సై వెంకట్, శ్రీను, ప్రిన్సిపాల్ స్వప్న, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్‌లో సోమవారం చౌటుప్పల్ షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఏఎస్ఐ ప్రభుచరణ్ , పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమల్‌రెడ్డి, సుధా, లలిత, రవళి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సీపీఎస్ విద్రోహ దినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మందాడి ఉపేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ భగవత్, అడిషనల్ సెక్రటరీ జనరల్ కుంట్ల అమరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వీరారెడ్డి,కో చైర్మన్ జగన్, సంపతి సుబ్బరాజు, దశమంత రెడ్డి ఉన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా కృష్ణ


నియామకపత్రం అందుకుంటున్న కృష్ణ

ఆలేరు: బీజేపీ జిల్లా కార్యదర్శిగా ఆలేరు పట్టణానికి చెందిన కామిటికారి కృష్ణ నియమకమయ్యారు. సోమవారం స్థానిక నాయకులు ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

కొలనుపాకను పర్యాటకంగా అభివృద్ధి చేస్తా


స్థానికులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

అలేరురూరల్ : కొలనుపాకను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో కలియదిరిగారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, కాంద్రాజు వెంకటేశ్వర్లు, ఆరె ప్రశాంత్, ఎజాజ్, గండమల్ల అశోక్, తుంగ కుమార్, చిలుకు కృష్ణ, బుగ్గ నవీన్, ఆంజనేయులు, విక్రమ్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బిహార్ ఓటర్ల జాబితాలను సవరించాలి


వలిగొండ : మాట్లాడుతున్న వీరయ్య

వలిగొండ : బిహార్‌లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, మళ్లీ సవరించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య డిమాండ్ చేశారు. సోమవారం వలిగొండ మండలంలోని నాగారంలో సీపీఎం గోకారం గ్రామ శాఖ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాలకు వలస పోయిన వారి ఓట్లను సైతం ఉద్దేశపూర్వకంగా తొలగించారని పేర్కొన్నారు. దీనిపై ప్రజాస్వామ్యవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్‌ను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల రాజయ్య, గడ్డం వెంకటేష్, తుర్కపల్లి సురేందర్, పబ్బు నారాయణ, సిరిపంగి శ్రీరాములు, నారి రామస్వామి, గంజి శ్రీను, పబ్బు యాదగిరి, నారి జంగయ్య, తొర్పునూరి శంకరయ్య, చెర్క వెంకటేష్, దేశపాక బాబు, రవి పాల్గొన్నారు.

బ్రిడ్జీల నిర్మాణాలు పూర్తి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు, రుద్రవెల్లి, శివారెడ్డిగూడెం, దంతూర్, సంగెం వద్ద నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని నిర్వహించిన ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు అంతకుముందు మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి పార్టీ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివిజన్ మాజీ కార్యదర్శి గూడురు అంజిరెడ్డి, పోచంపల్లి, బీబీనగర్ మండల కార్యదర్శులు కోట రాంచంద్రారెడ్డి, గాడి శ్రీనివాస్, నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, గూడురు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, ఉమర్, సతీష్, వడ్డేపల్లి యాదగిరి, బిక్షపతి, జంగయ్య, అశోక్, బుగ్గ లక్ష్మయ్య, పొనమోని కృష్ణ, పుష్పలత పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిట్టల రవి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, మద్దెపురం రాజు, గుండు వెంకటనర్సు, వేముల భిక్షం, పైళ్ల యాదిరెడ్డి, నర్సింహ, మెతుకు అంజయ్య, చంద్రయ్య, యాదయ్య పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామికి బోనాలు


రామన్నపేట : నిధానపల్లిలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వస్తున్న మహిళలు


యాదగిరిగుట్ట రూరల్: దాతర్‌పల్లిలో..

రామన్నపేట : మండలంలోని నిధానపలిలో సోమవారం కంఠమహేశ్వరస్వామి బో నాల వేడుకలను కనులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ కొండ బుచ్చిబాబు, నాయకులు కొండ మల్లేశం, కట్టగూరి ప్రసాద్‌బాబు, కొండ శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, పోతగాని రామరాజు, వీరమల్ల భిక్షం, కొండ నడిపి మల్లయ్య, పోతగాని కిష్టయ్య, నడిపిశేఖర్, నాగభూషణం, రంగయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో సోమవారం కాటమయ్య బోనాల మహోత్సవాన్ని నిర్వహించారు.

వలిగొండ : మండలకేంద్రంలో సోమవారం శ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాల మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో పబ్బు ఉపేందర్ బోస్, మారగోని శ్రీనివాస్, కొండూరు వెంకన్న, భాస్కర్, బండారపు లింగ స్వామీ, కాసుల వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషిచేయాలి


భువనగిరి : సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషిచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని భువనగిరి ఖిలా వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. జైహింద్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎంపీ హనుమంతరావు, కత్తి వెంకటస్వామి, హరిశంకర్‌గౌడ్, అవెజ్‌చిస్తీ, అనిల్‌రెడ్డి, పాశంయాదగిరి,రవికుమార్‌గౌడ్, అంజయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, గోపి కృష్ణ, శ్రీనివాస్,వెంకటేష్, వెంకటేశ్వర్లు, ప్రమోద్, రవికుమార్, జహంగీర్ పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

పట్టణ కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుర్గపతి లక్ష్మీనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, నర్ల నర్సింగ్‌రావు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ఉమాశంకర్ రావు, బలరాం, నర్సింహ్మరావు, కృష్ణాచారి, శ్రీశైలం, శ్రవణ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని యాదగిరిపల్లిలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సీస కృష్ణగౌడ్, కోల వెంకటేష్‌గౌడ్, మిట్ట వెంకటయ్యగౌడ్, శిఖ శ్రీనివాస్‌గౌడ్, బాలనర్సయ్యగౌడ్, ర్యాకల రాజుగౌడ్, చందు, కృష్ణ, మణికంఠగౌడ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలో గౌడ సంఘం అధ్యక్షులు గాజు రఘుపతి గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, ఆరె రమేష్ గౌడ్, రవికుమార్ గౌడ్, మచ్చ కిష్టయ్య, సిద్దిరాములు, బాలయ్య పాల్గొన్నారు.

ఆలేరు : ఆలేరు పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పు ట్ట మల్లేష్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్‌గౌడ్, మల్లేష్ గౌడ్, జల్లి నర్సింహులు నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కామిటికారి కృష్ణ, వెంకటేష్, పంపరి లక్ష్మీనారాయణ, సృజన్‌కుమార్‌గౌడ్,నర్సింహ్మరెడ్డి, మహేందర్‌గౌడ్, అంజన్‌కుమార్ పాల్గొన్నారు. గౌడ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళలర్పించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌గౌడ్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దూపటి వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, దూడల చంద్రమౌళి, గణగాని రాము, సుంకరి సృజన్ కుమార్, జనగాం సిద్దులు, క్లెం జితేందర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , కలిమెల నర్సయ్య, శివార్ల శ్రీనివాస్ , నిలిగొండ మత్స్యగిరి, గొలుసుల శ్రీనివాస్, చింత గణేష్;కిసటయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు. గౌడ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్యం గౌడ్, తండ సత్తయ్య, రాచకొండ బాలరాజు గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో డి.బాలాజి, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి, దయాకర్, జూనియర్, విజయ, జయమ్మ, ఏపీవోలు , సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, వెంకటేష్ గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్,రంగా రామాగౌడ్, కట్టా శ్రీకాంత్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురంలో సోమవారం సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, పంజాల నర్సయ్య, అయిలయ్య, పోతగాని మల్లేశం గౌడ్, రంగ శ్రీను, లింగం పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తంగడపల్లిచౌరస్తాలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతకింది అంజయ్య, తొర్పునూరి వెంకటేశం, పబ్బు రాజుగౌడ్, బత్తుల శ్రీశైలం, తొర్పునూరి మల్లేష్, గిర్కటి నిరంజన్,ఊడుగు శ్రీనివాస్, చెవగోని వెంకటేష్, ఊడుగు మల్లేష్, బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఎల్లగిరి,ఆరెగూడెం గ్రామాల్లో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతకార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని అశోక్ గౌడ్, మారగోని పద్మ, బాగోని నర్సింహ్మ,శ్రీశైలం,దేవేందర్,మల్లేశం,శంకర య్య,బద్దం నరేష్,రాజేష్,ఎల్లగిరి మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీగౌడ్, ప్రభాకర్, స్వామిగౌడ్, సత్తిరెడ్డి, సంజీవ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, బాలరాజుగౌడ్, పాండురంగం గౌడ్, అంజయ్యగౌడ్, మల్లేష్ గౌడ్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్‌గౌడ్, సార బాలయ్యగౌడ్, తండ వెంకటేష్, కండె యాదయ్య, బండి యాదగిరి, గడ్డం బాల్‌రాజు, చెర్కు బాలయ్య, తండ నాగేశ్, ముప్పిడి శ్రీనివాస్, కిరణ్‌కుమార్, సుమన్‌గౌడ్, పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, రవీందర్, కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని సుంకిశాల, ఎం. తుర్కపెల్లి గ్రామాలో నిర్వహించిన కార్యక్రమాల్లో మద్దెల రాజయ్య, చెరుకు శివయ్య, ఆంజనేయులు, రాగీరు మల్లేష్, లక్ష్మయ్య, పలుసం స్వామీ, ధనుంజయ్య, మారయ్య, మచ్చగిరి, బిక్షపతి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్, సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ రాములు, డీటీ శైలజ, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఏపీఓ వెంకన్న, ఏఈ ఆశిష్‌రాఘవ, రవిందర్, మల్లేశం లెనిన్, సత్యం, శ్రీనివాస్, జంగయ్య, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన గంట దిలీప్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మృతుడి కుటుంబానికి రూ.41,600 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గడ్డమీది పాండరి, మొగులాల్, భిక్షం, నగేష్, మహోదయ్ ఉన్నారు.

నానో యూరియాపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి, జూలూరు గ్రామాల్లో సోమవారం ఏఓ శైలజ ఆధ్వర్యంలో నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు నరేశ్, రాజేశ్, శ్వేత, స్వప్న పాల్గొన్నారు.

పాఠశాల అదనపు గది నిర్మాణానికి విరాళం

వలిగొండ : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో అదనపు గది నిర్మాణానికి కాంగ్రెస్ మండల నాయకుడు ఐటిపాముల రవీంద్ర రూ. 20వేల విరాళాన్ని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌కు అందజేశారు.